# మీ సమస్య-మా పరిష్కారం : మంత్రి టీజీ భరత్



**కర్నూలు పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** కర్నూలు నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కర్నూలు నగరంలోని స్థానిక మౌర్య హెూటల్‌లోని శ్రీ ఆర్య ఫంక్షన్ హాల్‌లో కర్నూలు నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కొరకు 'మీ సమస్య-మా పరిష్కారం' అనే కార్యక్రమం ద్వారా ప్రజల నుండి రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, అధికారులు పాల్గొన్నారు.




జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా

# మంచి వాతావరణం కల్పించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** జిల్లాలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు కావలసినంత భూమి సిద్ధంగా ఉందని, ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 56వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశ్రామికవేత్తలతో స్నేహపూర్వకంగా ఉండాలని, మంచి వాతావరణం కల్పించి పరిశ్రమలు జిల్లాలో మరిన్ని ఏర్పాటయ్యేలా అధికారులంతా చిత్తశుద్ధితో, వేగంగా పనిచేయాలన్నారు. జిల్లాలో రూ.30.21 కోట్లతో ఏర్పాటయ్యే నూతన పరిశ్రమ M/s.Astrobase Space Technologies Pvt. Ltd కి 21.52 ఎకరాల భూమి కేటాయించడమైనదని, శరవేగంగా అన్ని శాఖలు స్పందించి సకాలంలో భూమి కేటాయింపు చేసేందుకు బాగా కృషి చేసిన ఏపీఐఐసీ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. సింగిల్ విండో పోర్టల్‌లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. పీఎంఈజీపీ పథకము ద్వారా రుణము మంజూరు అయిన యూనిట్లకు, రుణము మంజూరులో జాప్యము లేకుండా చేయాలన్నారు. అదేవిధంగా స్టాండప్ ఇండియా పథకం కింద లబ్ధిదారులకు రుణాలు తొందరగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈ ఏడాది కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా రుణాల మంజూరు చేయాలని ఎల్డీఎంను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో సాధారణ కార్యకలాపాలు, ప్రాజెక్టులు ఉంటాయని, వాటిని చేపట్టడంతోపాటు కొత్త ప్రాజెక్టులు తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని కూడా పూర్తి చేయాలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద వచ్చిన దరఖాస్తులను గడువులోపే పరిష్కరించాలని, పెండింగ్ ఉంచరాదన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద స్టేజ్ 1, 2లో దరఖాస్తులు ఎలాంటి పెండింగ్ ఉండరాద న్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, సేల్స్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిటిసి వీర్రాజు, ఏపీపీసీబీ ఈఈ మునిప్రసాద్, అహుడా ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, ఎల్డిఎం నర్సింగరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ, ఏపీఎస్ఎఫ్పి బిఎం మహేష్, డిపిఓ నాగరాజు నాయుడు, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిఐఏ ప్రతినిధి రాజశేఖర్, ఫ్యాఫ్సి ప్రతినిధి రంగారెడ్డి, ఫ్యాఫ్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి చిన్న వెంకటేష్, ఆయా శాఖల అధికారులు, పలువురు మెంబర్లు పాల్గొన్నారు.








# బీడు భూముల్లో ఉద్యాన పంటలు

## - కలెక్టర్ రాజకుమారి గణియ

**నంద్యాల పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** రైతుల పెట్టుబడి తగ్గాలి....తలసరి ఆదాయం పెరగాలి. డ్రోన్ టెక్నాలజీ వినియోగం పెరగాలిడ్రిప్ ద్వారానే రసాయనిక ఎరువులు వినియోగించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. జిల్లాలో ఖరీఫ్ చివరలో 2 లక్షల ఎకరాల్లో మూడు నెలలు సెనగ పంట సాగుకు మాత్రమే పరిమితమై మిగిలిన కాలాన్ని వృధాగా ఉంచుతున్న బీడు భూముల్లో ఉద్యాన పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో నాణ్యమైన ఉల్లి, మిర్చి, పసుపు పెంపకం కోసం హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వర్క్ షాప్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. హార్టికల్చర్ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, మార్క్ ఫెడ్ డిడి హరినాథ్ రెడ్డి, నాబార్డు డిడిఎం సుబ్బారెడ్డి, మహానంది హార్టికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డా.ముత్యాలనాయుడు, కిషోర్ కుమార్, యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బాలరాజు, ఐటిసి సంస్థ మేనేజర్ విష్ణువర్ధన్, డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి వెంకట్ గౌడ్, ఎఫ్పిఓలు, హార్టికల్చర్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల మండలాల్లో ఖరీఫ్ చివరిలో మూడు నెలలు మాత్రమే 2 లక్షల ఎకరాల్లో సెనగ పంట వేసి తర్వాతి 9 నెలల సమయమంతా బీడు భూములుగా వదిలేస్తున్నారని సంబం ధిత భూముల్లో ఉద్యాన పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించా లన్నారు. సదరు మండలాల జీవన ప్రమాణాల కంటే ఇతర మండలాల తలసరి ఆదాయం ఎక్కువగా వుంటోందన్నారు. దీంతో రైతాంగంతో పాటు జిల్లా అభివృద్ధికి నష్టం వస్తుందని సంబంధిత భూముల్లో ఉద్యాన వాణిజ్య పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో 43 శాతం అభివృద్ధి వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారానే రంగాల పైనే ఆధారపడి ఉందని కలెక్టర్ తెలిపారు. అలాగే సర్వీసు విభాగం నుండి 39 శాతం, పరిశ్రమల నుండి 18 శాతం అభివృద్ధికిదోహదపడుతున్నాయ న్నారు. ప్రధానంగా ఉద్యాన శాఖ నుండి 7వేల కోట్లు,పశు సంవర్ధక శాఖ నుండి మరో 7 వేల కోట్లు, వ్యవసాయ శాఖ నుండి 3 వేల కోట్లు, చేపల పెంపకం ద్వారా వెయ్యి కోట్లు వెరసి మొత్తం 17 వేల కోట్లు జిల్లాకు గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్ట్ గా ఆదాయం వస్తుందని కలెక్టర్ తెలిపారు.

రానున్న రోజుల్లో 17 వేల కోట్ల నుండి 22 వేల కోట్ల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటూ రైతుల పెట్టుబడి తగ్గించి తలసరి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉద్యానవన పంటల పరంగా మామిడి, మిరప, పండ్లు జిల్లా అభివృద్ధికి తోడ్పడుతు న్నాయని... అదే విధంగా పూల మొక్కల పెంపకానికి సంబంధించి 5 వేల ఎకరాల్లో చామంతి, వెయ్యి ఎకరాల్లో మల్లె, ఐదు వందల ఎకరాల్లో గులాబీ పంట వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎకరాకు 26 మెట్రిక్ టన్నుల అరటి దిగుబడి ఉంటే అదే బంచ్ ప్రొటెక్షన్ చేయడం ద్వారా ఎకరాకు 40 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. చిరుధాన్యాలు చక్కగా ప్రాసెసింగ్ చేసి బ్రాండింగ్ ఇవ్వడంతో పాటు మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పంటలకు అవసరానికి మించి యూరియా వెయ్యడం వల్ల భూసారం తగ్గి దిగుబడి తగ్గుతుందన్నారు. ఇందుకోసం డ్రిప్ ద్వారానే రసాయనిక ఎరువులు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సాయిల్ రేక్లమేషన్ చేయడం ద్వారా భూసారం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అవసరాన్ని మించి పంటకు నీరు ఇవ్వడం వల్ల భూమిలో ఉన్న మైక్రో న్యూట్రియెంట్స్ నిల్వ ఉండే అవకాశం ఉండదన్నారు. గతంలో దొరికిన మాదిరిగా కూలీలు దొరకడం లేదని

తరువాయి 5లో..

ప్రభుత్వ ఆసుపత్రి, రోడ్ల నిర్మాణాన్ని

# పరిశీలించిన మంత్రి హరీష్ బాబు



**ధర్మవరం, పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ధర్మవరం నియోజకవర్గ, ఎన్డీఏ కార్యాలయం, మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోడ్డు పనులు ఎలా జరుగుతున్నాయి? నీటిని పెడుతున్నారా? లేదా? సకాలంలో పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్లు తగిన జాగ్రత్తలు వహించాలని వారు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించారు. వార్డుల్లో ఉన్న రోగులను స్వయంగా పరిశీలించి ఆసుపత్రిలో వైద్యులు అందిస్తున్న చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్య చికిత్సలను అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నజీర్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# వడదెబ్బ గురించి ప్రజలకు అవగాహన

## - డాక్టర్ ఫిరోజా బేగం




**ధర్మవరం, పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, రావులచెరువు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫిరోజా బేగం, డిఐఓ దగ్గర శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల పలు రికార్డులను వారు తనిఖీ చేశారు. వేసవికాలంలో ప్రజలు ఏవిధంగా ఉండాలి? తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి ప్రజలకు తెలపాలని, ముఖ్యంగా వడదెబ్బ గూర్చి కూడా తెలియజేయాలని వారు తెలిపారు. ల్యాబ్ రికార్డులను తనిఖీ చేసి తగు సూచనలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. తదుపరి ఇమ్యునేషన్, ఎన్‌సిడి, ఆర్‌సిహెచ్ ప్రోఫార్మెన్స్, పిఎంజెఏవై కార్డ్స్ డెలివరీస్ గూర్చి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో నాగేంద్ర నాయక్, వైద్యులు డాక్టర్. దిలీప్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన పి4 విధానం : జిల్లా కలెక్టర్ రంజిత్ భాష






**కర్నూలు, పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పేదరిక నిర్మూలనకు పి4 (ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం) విధానంపై స్టేక్ హెూల్డర్లతో, ఇండస్ట్రియల్ అసోసియేషన్స్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ప్రముఖులతో తదితరులతో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యాం బాబు, స్టేక్ హెూల్డర్లు, ఇండస్ట్రియల్ అసోసియేషన్స్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ రికార్డు... మహిళా ఉత్పత్తి విక్రయాలు..




**అనంతపురం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** మహిళా సంఘాల ఉత్పత్తులను వావ్ జాని అనే యాప్ ద్వారా అంతర్జాలంలో లక్ష్యాలను మించి విక్రయించిన నేపథ్యంలో గిన్నిస్ బుక్ రికార్డు లభించింది. అనంతపురం మెప్మా కార్యాలయం వారు పంపిన అవార్డు ధ్రోపత్రాన్ని ధర్మవరం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ చేతుల మీదుగా మెప్మా సిబ్బందికి అందించారు. ఈనెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా ఒక్కరోజే రెండు లక్షలకు పైగా విక్రయాలు చేసినందుకు అవార్డులు దక్కాయి. ధర్మవరం పురపాలక సంఘం మెప్మా పరిధిలో 200458 సంఘాలు ఉండగా వెయ్యి మంది సభ్యులు తమ ఉత్పత్తులను విక్రయించారు. టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్, సిఓ, తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ స్పాట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు


## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** జిల్లాలో 37 బ్లాక్ స్పాట్లను గుర్తించగా, ఆయా బ్లాక్ స్పాట్లలో రెండు వారాల్లోగా సీసీ కెమెరాలు ఏర్పాటు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని, ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్,జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని బ్లాక్ స్పాట్లలో పోలీస్ శాఖ కోరుకున్న విధంగా ప్రమాదాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు జాగ్రత్తగా అమర్చాలన్నారు. ఆయా చోట్ల సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతినెల రోడ్డు భద్రతలో భాగంగా జరిమానాల వసూలు, విఠౌట్ హెల్మెట్, ఓవర్ స్పీడ్ వెళ్తున్న వారిని ఎంతమందిని పట్టుకున్నారు, తదితర అంశాలపై ప్రొఫార్మాలో ప్రతినెల వివరాలను అప్డేట్ చేయాలన్నారు. నగరంలో 164 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. వేసవి నేపథ్యంలో నగరంలోని సిగ్నల్స్ ప్రాంతాలలో గ్రీన్ షేడ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్లపై మార్కింగ్, రీ పెయింటింగ్ చేయాలన్నారు. రోడ్డు భద్రత కింద ఆటోలు, వాహనాలు ఓవర్ లోడింగ్ తో వెళ్లకుండా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలని, 1972 టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్ ను కలెక్టరేట్లోని ఎలక్ట్రానిక్ డిస్ ప్లే బోర్డులో ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ నగరంలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వామమై మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. నగరంలోని జిజిహెచ్ లో మానసిక వైద్య నిపుణులను నియమించాలన్నారు. ఈ సందర్భంగా ఐఎస్ఐ మార్కు కలిగిన హెల్మెట్ ను ఉపయోగిస్తున్న ధన్వి మోటార్స్ లో పనిచేసే అరుణ్ కుమార్ కు సర్టిఫికెట్, మెమెంటోలను జిల్లా కలెక్టర్, ఎస్పీ అందజేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవోలు కేశవ నాయుడు, వసంత బాబు, ఎస్బిఆర్ఎస్ శ్రీనివాస్, ఆర్.అండ్ బి ఎస్ఈ రాజగోపాల్, డిటిసి వీర్రాజు, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ బాలరాజు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డీఎస్పీలు శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎన్హెచ్ఏఐ పిడి తరుణ్ కుమార్, ఐరాడ్ జిల్లా మేనేజర్ నాయక్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనంతపురంలో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయాలి

## - ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**న్యూఢిల్లీ, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 2025 :** అనంతపురం ఎంపీ అంబికా జి.లక్ష్మీనారాయణ, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి రంజిత్ సింగ్ ని కలుసుకుని, ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ప్రాసెసింగ్ రంగం అభివృద్ధిలో భాగంగా ఆహార ప్రాసెసింగ్ పథకాల అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధానంగా ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రామాణీకరణ పథకం అమలు, ఇందులో భాగంగా తిరుపతి, విశాఖపట్నం జిల్లాల్లో మంజూరైన రెండు ఇన్‌క్యుబేషన్ సెంటర్ల ప్రగతి గురించి చర్చించబడింది. తిరుపతి ఇన్‌క్యుబేషన్ సెంటర్ త్వరలో ప్రారంభం కానుంది, ఇది ఆ ప్రాంతంలోని సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలవనుంది. అలాగే, ప్రధాన్ మంత్రి కిసాన్ సంపద యోజన పథకాల అమలును మరింత మెరుగుపరచే వ్యూహాలు, నిధుల సద్వినియోగం, అనంతపురం జిల్లాలో ప్రధానంగా ఉద్యాన పంటల అభివృద్ధి కోసం జిల్లాలో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు కు శ్రీకారం చుట్టాలని, మరింత మందికి వీటి ప్రయోజనాలు అందేలా చేయడం వంటి అంశాలపై చర్చించారు. ఈ భేటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ప్రాసెసింగ్ రంగాన్ని బలోపేతం చేసి, యువ పారిశ్రామికవేత్తలు, రైతులు, చిన్న తరహా వ్యాపారాలకు కొత్త అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రతిబద్ధత వ్యక్తమైంది.

## విడుదల రజనీ, ఆమె మరిది గోపిపై మరో కేసు రెడీ..!



**కడప రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** వైసీపీ నేత మాజీ మంత్రి విడుదల రజిని కష్టాలు రోజురోజుకు రెట్టింపు అవుతున్నాయి. ఇటీవల స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించిన వ్యవహారంలో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం రాజకీయంగా పెద్ద ఎత్తున సంచలనంగా మారింది. రజనీపై నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవ రాయలు ఢిల్లీ వేదికగా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం ఇక్కడితో ఆగదని తాను ముందుకు తీసుకువెళ్తానంటూ లావు కృష్ణదేవరాయులు విడుదల రజనీకి వార్నింగ్ ఇచ్చారు. స్టోన్ క్రషర్ యజమాని నుంచి ఆమె రెండు కోట్ల రూపాయలు రాత్రి 11 గంటల సమయంలో తీసుకున్నట్లుగా సాక్షాలను కూడా పోలీసులు సేకరించారు. వాటి ఆధారంగానే గవర్నర్ అనుమతితో ఆమెపై కేసు నమోదయింది. ఇక తాజాగా ఆమె మరిది గోపి వ్యవహారం మరోసారి రజనీకి తలనొప్పిగా మారే అవకాశాలు కనబడుతున్నాయి. తాజాగా రజిని ఆమె మరిది గోపి పై జిల్లా ఎస్పీకి ఒక ఫిర్యాదు చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం వీరిపై ఎస్పీకి ఫిర్యాదు చేశారు. 2022 ఏప్రిల్ లో రజనీ అక్రమాలను తాను ప్రశ్నించినందుకు తన ఇంటిపై ఆమె దాడి చేయించారని అందులో ప్రస్తావించారు. దాదాపు 100 మంది వచ్చి తనపై దాడి చేశారని తన కారుని ఇంట్లో ఫర్నిచర్ ని నాశనం చేశారని అలాగే మూడు రోజులపాటు విధ్వంసం సృష్టించి తనను తన కుటుంబ సభ్యులను చిత్రహింసల గురి చేశారని సుబ్రహ్మణ్యం ఫిర్యాదులో పేర్కొన్నారు. అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసిన సరే పట్టించుకోలేదని నామమాత్రంగా కేసు నమోదు చేసినట్టు ఆయన ఎస్పీకి ఫిర్యాదు చేశారు. రజనీపై ఆమె మరిదిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఎఫ్ఐఆర్ లో వారిద్దరి పేర్లు చేర్చాలని కోరారు.

### ఏఐసీసీ సమావేశానికి హాజరైన

## తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, మార్చి 28 :** రాహుల్ గాంధీ గారి అధ్యక్షతన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే సారథ్యంలో పీసీసీ అధ్యక్షులు వైఎస్ షర్మిలారెడ్డి గారితో న్యూఢిల్లీ నందు గల ఏఐసిసి ప్రధాన కార్యాలయం నందు ఏఐసీసీ సమీక్ష సమావేశమునకు హాజరైన తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు, న్యూఢిల్లీలో జరిగినటువంటి ఏఐసిసి సమావేశము నందు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు రాబోవు ఎలక్షన్లలో పార్టీ గెలుపుకై ఏ విధంగా పోరాడాలి, పార్టీని ప్రజలకు చేరువ చేయడానికి ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలి దిశా నిర్దేశం చేస్తూ రాబోయే రోజులు కాంగ్రెస్ పార్టీవేనని తెలియజేశారు. మల్లికార్జున కర్గే గారు మాట్లాడుతూ కాంగ్రెస్ కుటుంబంలో ప్రతి ఒక్కరూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేవరకు సైనికుల వలె పనిచేయాలని, భారతదేశం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని భారతదేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కళిందర్, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు శబరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నం దాసరి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంఘం సమస్యలపై వినతి పత్రం



**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ప్రతినిధి, మార్చి 28 :** తిరుపతి జిల్లాలోని ఏపి ఎస్ పిడి సిఎల్ విభాగం ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం శ్రీకాళహస్తి జన సేన పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి కోట వినుతను కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వాచ్ అండ్ వార్డు నుంచి షిఫ్ట్ ఆపరేటర్లుగా పదోన్నతి పొందిన దాదాపు 170 మంది ఉద్యోగులకు జీతాలు, ఉద్యోగ గ్రేట్ స్కేల్ పెరగలేదని వారు వాపోయారు. ఈ విషయాన్ని ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని వినుత హామీ ఇచ్చారు.

## మయన్మార్, థాయిలాండ్ భూకంపంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి





**కడప, పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** అన్ని విధాలా సాయం చేస్తామన్న మోదీ మయన్మార్, థాయిలాండ్‌లలో భూకంపం వల్ల సంభవించిన భయంకరమైన విధ్వంసంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మయన్మార్, థాయి లాండ్‌లలో భూకంపం తర్వాత పరిస్థితి గురించి తాను ఆందోళన చెందుతున్నానని ఆయన అన్నారు. అందరి భద్రత, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నానన్నారు. భారతదేశం అన్ని విధాలుగా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ విషయంలో, భారత్ అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు కొనసాగించడం గురించి విదేశాంగ మంత్రిత్వ శాఖతో చర్చ జరిగింది.

## శ్రీకాళహస్తి, 50% వడ్డీ రాయితికి అనూహ్య స్పందన




**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, మార్చి 28 :** శ్రీకాళహస్తి పురపాలక సంఘంలోని ప్రజలకు బకాయిలపై 50% రాయితీ లభిస్తుందడంతో ప్రజల నుంచి స్పందన అనుహ్యంగా వస్తుంది. శుక్రవారం ప్రజలు బకాయిలను చెల్లించడానికి అధిక సంఖ్యలో మున్సిపల్ కార్యాలయానికి విచ్చేస్తున్నారు. పురపాలక సంఘానికి ఇంటి పన్ను ఖాళీ స్థలాలపై పన్ను బకాయిలను వసూలు చేయడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుంటూ పూరపాలక సంఘ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారు.

# బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు తీపికబురు.. 5జీ సేవలకు ముహూర్తం ఫిక్స్




**కడప, పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** భారత ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్.. కస్టమర్లకు తీపి కబురు ప్రకటించింది. త్వరలోనే దేశంలో 5జీ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. జూన్ నుంచి బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలను అందిస్తుందని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రకటించారు. ఈ క్రమంలోనే 5జీ నెట్‌వర్క్ విస్తరణ గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ సేవలను ముందుగా ఢిల్లీలో ప్రారంభం కానున్నాయని స్పష్టంచేశారు. అలానే ఢిల్లీలో 5జీ సేవలను ప్రారంభించిన తర్వాత పలు నగరాలకు సైతం ఈ సేవలను విస్తరించనున్నారు. 5జీ సేవలు అందుబాటులోకి వస్తే వినియోగదారులకు మరింత వేగవంతమైన ఇంటర్నెట్ కనెక్టివిటీ లభిస్తుందని వెల్లడించారు. కాల్స్ విషయంలో కూడా క్వాలిటీ మరింత పెరుగుతుందని వివరించారు. 5జీ సేవలు అందుబాటులోకి వస్తే ప్రైవేట్ టెలికాం ఆపరేటర్లతో బీఎస్ఎన్ఎల్ పోటీ పడుతుందని కూడా ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు బీఎస్ఎన్ఎల్ ను పునరుజ్జీవింప జేయడానికి ప్రభుత్వం భారీ బడ్జెట్ కేటాయించింది. గత ఏడాది బడ్జెట్‌లో రూ.80,000 కోట్లకు పైగా నిధులను కేటాయించింది. నూతన సాంకేతికతను అందించడానికి, వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడానికి ఈ నిధులను వినియోగించనున్నారు. గత ఏడాది జూలైలో ప్రైవేట్ టెలికాం కంపెనీలు రీఛార్జ్ ధరలు పెంచడంతో చాలామంది BSNL నెట్‌వర్క్‌కి మారారు. గత ఏడాది జూలై, సెప్టెంబర్ నెలల్లోనే లక్షల మంది ఒక్కసారిగా BSNLకి మారారు. ఇప్పుడు 5జీ కూడా అందుబాటులోకి వస్తే యూజర్ల సంఖ్య మరింత పెరుగుతోందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు అదిరిపోయే ఆఫర్ తీసుకువచ్చింది. రూ. 1499 ప్లాన్‌తో అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 SMS, 24GB డేటాను అందిస్తుంది. ఈ ఆఫర్ అంతకు ముందు 336 రోజులకు మాత్రమే ఉండగా.. ఇప్పుడు ఆఫర్లో మరో 29 రోజుల చెల్లుబాటును ఉచితంగా అందిస్తోంది. ఈ వ్యాలిడిటీతో కలిపి మొత్తం 365 రోజులకు ప్లాన్ వర్తించనుంది. అంతే కాకుండా ఈ ప్లాన్‌తో Lystn Podcast, Zing Music, BSNL Tunes సహా పలు సేవలను ఉచితంగా పొందవచ్చు.

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా లఘుచిత్రాల ద్వారా ప్రచారం

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ మార్చి 28 :** విద్యుత్ ప్రమాదాలు జరగకుండా లఘుచిత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా లఘుచిత్రాల ద్వారా అవగాహన చేపట్టాలనే సదుద్దేశముతో విద్యుత్ శాఖ, రైతులు, ఆర్‌డిటి సిబ్బంది సంయుక్తంగా లఘుచిత్రాలను రూపొందించగా, వాటిని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారులు, రైతులు, రైతుకూలీలు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా అవగాహన కల్పించేందుకు లఘుచిత్రాలను వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. తద్వారా విద్యుత్ ప్రమాదాలపై అవగాహన లోపం లేకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. లఘుచిత్రాలను రూపొందించిన సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, విజిలెన్స్ సి.ఐ విశ్వనాథ్ చౌదరి, ఈ.ఈ జే.వి.ఆర్.ఏ.ఎమ్.ఈ.ఎస్.హెచ్, డి.ఇలు రామకృష్ణ, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పుట్టపర్తి నారాయణచార్యుల జయంతి



**కర్నూలు, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 28 :** శ్రీ పుట్టపర్తి నారాయణచార్యుల జయంతిని పురస్కరించుకుని స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణ చర్యలు లక్ష్మీదేవి శ్రీనివాసచార్యులు అనే పుణ్య దంపతులకు 1914 మార్చి 28న అనంతపురం వద్ద గల చియ్యేడు అనే గ్రామంలో జన్మించారన్నారు. వీరి పూర్వీకులు పుట్టపర్తిలో నివసించడం ఉన్న పుట్టపర్తి పేరు అయిందన్నారు. 140 పైగా గ్రంధాలు రచించారు. అందులో నవలలు ,నాటకాలు, కావ్యాలు ,సాహిత్య ,విమర్శనము, చారిత్రక రచనలు ఉన్నాయి. శివతాండవం అతనికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో పద్మశ్రీ బిరుదును 1972లో పొందాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సెర్ప్వారు సీఈఓ వేణుగోపాల్, జల వనరుల శాఖ ఎస్ఈ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుభాషా సంస్కృతుల పరిరక్షణకు ప్రతినబూనుదాం

### పైనేని తులసినాథం నాయుడు




**పలమనేరు పెన్ పవర్ మార్చి 28 :** తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు తెలుగు వారందరూ ఉగాది పండుగ రోజు ప్రతిన బూనాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పైనేని తులసినాథం నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి మరియు జాయినింగ్ ద డాట్స్ ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో ముందస్తు విశ్వావసు నామ ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని కళా మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాలలో అన్ని యాజమాన్య పాఠశాలల్లో మాతృభాషా మాధ్యమాన్ని తప్పనిసరి చేసి, నిష్ణాతులైన ఆంగ్ల ఉపాధ్యాయులచే ఇంగ్లీషు నేర్పించాలన్నారు. తెలుగు ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయాలని,తెలుగు మాధ్యమంలో చదువుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యత కల్పించాలని,అన్ని రకాల నామఫలకాలపై తెలుగులో ఏర్పాటు చేయని వారికి అపరాధం విధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చిత్తూరుకు చెందిన నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం అధ్యక్షురాలు కరణం విమల ఏర్పాటుచేసిన గీతాంజలి స్మారక పురస్కారాన్ని పలమనేరు బాలాజీకి అందించారు. అలాగే ఎన్.భాస్కర్, డాక్టర్ రాజారెడ్డి, డాక్టర్ వాసు,డాక్టర్ సుశీల, కిరణ్ కుమార్, గురుమూర్తి, బాలాజీ, చంద్రశేఖర్,సరిత, నరసింహులు నాయుడు, రెడ్డప్ప నాయుడు,శక్తి ప్రసాదులకు శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి,పద్మశ్రీ శ్రీనాథ్, యుగంధర్, చంద్రశేఖరయ్య, ఎల్లంపల్లె నరేంద్ర,శ్రీపురం సీతారామయ్య, మాధవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్






**అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి, 28 :** ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఏప్రిల్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి సంబంధించిన సన్నద్ధతపై డిఆర్డీఏ, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మొత్తం పెన్షన్లు 2,79,165 ఉండగా, పెన్షన్ల మొత్తం 123.76 కోట్ల రూపాయలు పంపిణీ చేయాల్సి ఉందని, ఇందుకు సంబంధించి అన్ని విధాల సన్నద్ధం కావాలన్నారు. ఏప్రిల్ 1వ తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలని, ముందుగా వెళ్ళరాదన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి అవినీతికి తావివ్వరాదన్నారు. లబ్ధిదారులను మంచి మాటలతో పలకరించాలని, వృత్తిపరమైన ప్రవర్తన ముఖ్యమైనదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పెన్షన్ల పంపిణీకి సంబంధించి పేదల సేవలో ప్రభుత్వం అని చెప్పడం జరిగిందని, ఎలాంటి హడావుడి లేకుండా పెన్షన్లను పంపిణీ చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి శనివారంలోగా బ్యాంకుల నుంచి డబ్బులు డ్రా చేసుకొని పెట్టుకోవాలని, ఈ విషయమై ఆయా మండలాల ఎంపీడీవోలు బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ ప్రతివారం రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్‌కు సంబంధించి సంబంధిత లబ్దిదారులతో మాట్లాడి ఏం జరిగిందనేది అనలైజ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) సర్వే కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడలో ప్రారంభించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి అవగాహన కల్పించాల న్నారు. జిల్లా నుంచి బస్సు ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థులు, రైతులు, లేబర్స్‌ను గుర్తించి అక్కడికి పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఎల్డిఎం నర్సింగరావు, సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, లేబర్ డీసీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో జాబ్ మేళా..






**అనంతపురం, పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్ మార్చ్ 28 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఎంప్లాయిమెంట్ మరియు సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో మరియు నలంద డిగ్రీ కళాశాల వారి సహకారంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా అనంతపురం నియోజకవర్గంలో జాబ్ మేళాను నగరంలోని నలంద డిగ్రీ కళాశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి 14 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాకు సుమారు 156 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా, అందులో 94 మంది వివిధ కంపనీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ జాబ్ మేళ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రతాప్ రెడ్డి, నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సూర్యనారయణ, నైపుణ్యాభివృద్ధి సిబ్బంది జగన్, సంజామల రఫీ, నారాయణస్వామి మరియు కళాశాల సిబ్బంది హజరయ్యారు. ?

## జామియా మసీద్‌లో ఇఫ్తార్

## ముక్కా రూపానంద రెడ్డి





**రైల్వే కోడూరు, పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మార్చి 28 శుక్రవారం నాడు రైల్వే కోడూరు పట్టణం జామియా మసీద్ నందు ముస్లిం మత పెద్దలు మరియు మైనారిటీ నాయకుల ఆహ్వానం మేరకు నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంఛార్జ్ & KUDA ఛైర్మన్ శ్రీ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం మైనారిటీ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తమ ఆహ్వానాన్ని మన్నించి ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముక్కా రూపానంద రెడ్డిని ముస్లిం మత పెద్దలు, మైనారిటీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తియార్ విందు

### - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, మార్చి 28 :** ముస్లిం సోదరులు పవిత్ర పండుగగా జరుపుకోనున్న రంజాన్ పండుగను పురస్కరించుకొని కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శుక్రవారం ఈద్గాలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. రంజాన్ మాసంలో పరమ పవిత్రంగా ఉపవాసాలు ఉండి రంజాన్ పండుగను జరుపుకోనున్న ముస్లిం కుటుంబీకులందరికీ నా యొక్క శుభాకాంక్షలు అంటూ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రుచికరమైన పలు రకాల వంటకాలతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి ముస్లిం సోదరులతో వారి ఆనందాన్ని పంచుకున్నారు. నా గెలుపు కోసం శ్రమించి, నాకు ఓటేసే నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ముస్లిం ఓటర్లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో అందరం కలిసికట్టుగా సహకరించాలని తెలిపారు.

## బీడు భూముల్లో ఉద్యాన పంటలు

**(3వ పేజీ తరువాయి)** అందుకు డ్రోన్స్ వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల జిల్లాలో 400 హెక్టార్లలో పామ్ఆయిల్ పంట వేయడం జరిగిందని అందుకు రైతులు కూడా పెద్ద ఎత్తున ముందుకు రావడం జరిగిందన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాల వల్ల తక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని అందుకు పోస్ట్ హార్వెస్టింగ్ ద్వారా చర్యలు చేసుకోవాలని, అందుకు ఖరీఫ్ లో ఉన్న పంటను నిల్వ చేసుకొని రబీలో అమ్మడం ద్వారా ఎక్కువ శాతం రాబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అందుకు నిల్వ, డ్రయింగ్, కోల్డ్ స్టోరేజ్ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహానంది ఆలయంలో దేవునికి వాడిన పూల ద్వారా అగరబత్తీలు తయారు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో పండించిన పంటలకు వాల్యూ యాడ్ చేయడం, డ్రిప్ ఇరిగేషన్, పండ్ల తోటల పెంపకం విస్తృతంగా చేపడితే జిల్లా ముందంజలో ఉండే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో సుమారుగా 4.5 లక్షల పశు సంపద ఉందని తద్వారా పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. భూములను ఖాళీగా ఉంచకుండా పశుగ్రాసాన్ని ఉత్పత్తి చేయాలన్నారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, రిజర్వాయర్లలో చేపల పెంపకాన్ని ముమ్మరంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు వివిధ యూనివర్సిటీల శాస్త్రవేత్తల పంట పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం మహానంది బనానా ఫార్మర్ సొసైటీ, బొల్లవరం ఫార్మర్ కమిటీ సభ్యులైన హుస్సేన్, అనురాధను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పంచ ప్రాధాన్యాలు



**దొనకొండ మార్చ్ 28 పెన్ పవర్ :** మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పంచ ప్రాధాన్యాలు ప్రభుత్వం వారి ఏర్పాటు చేయడమైనది ఇందులో భాగంగా దొనకొండలో ఒంగోలు డూమా పిడి జి జోసెఫ్ కుమార్ మరియు ఈఓఆర్డి షేక్ ఆదామ్ షరీఫ్ ఏపీవో దేవయ్య ఆధ్వర్యంలో దొనకొండ లో సమావేశ హాల్ నందు సీసీలు, టి ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తో సమావేశం నిర్వహించారు. ప్రకాశం జిల్లా దొనకొండ లో జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద పంచ ప్రాధాన్యాలు రాబోయే 2025 26 సంవత్సరానికి మూడు నెలల్లో ఉపాధి హామీ పథకంలో గ్రామస్థాయిలో పంచ ప్రాధాన్యాలైన పశువుల నీటి తొట్టెల నిర్మాణం మరియు లక్ష్యం మేరకు ఫారం పండ్ల నిర్మాణం పూర్తి చేయుటలో పంట కాలువల పూడికతీయుట సాగునీటి చెరువులు పూడిక మరియు ఉపాధి హామీలో వేతనం రోజుకు 290 నుంచి 300 వరకు రూపాయలు తగ్గకుండా ఉండేలా చూడ్డానికి ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు సమావేశంలో హాల్ నందు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒంగోలు డూమా పిడి జి జోసెఫ్ కుమార్ మాట్లాడుతూ రైతు పొలాలలో పడిన వర్షపు నీటిని ఒడిసిపట్టి ఆ నీటిని సేద్యపు నీటి కుంటలోకి మళ్లించి నీటిని వాడుకునే పంటలను సంరక్షించుకోవటమే ఫారం పాండు ముఖ్య ఉద్దేశమని గ్రామంలో రోజువారి పని కోరే కూలీలలో 15 నుంచి 20% వరకు ఫారం పాండ్ పని యందు నియమించాలంటూ ఇన్ లేట్ ఛానల్ వెడల్పును మూడు మీటర్ల నుండి రెండు మీటర్లకు తగ్గించి మరియు అవుట్ లెట్ పనులకు మెటీరియల్ పనులు లేకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని పలు అంశములపై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీవో దేవయ్య, ఈ ఓ ఆర్ డి షేక్ ఆదం షరీఫ్, మరియు టిఏలు ఎఫ్ఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పగడాల ప్రవీణ్ ఆత్మకు శాంతి కోరుతూ ఏబీఎం చర్చి సంఘం ర్యాలీ




**దొనకొండ మార్చి 28 పెన్ పవర్ :** మండల కేంద్రంలో ఏబీఎం చర్చి సంఘం పాస్టరు ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలంటూ దొనకొండ ఏబీఎం చర్చ్ సంఘ సభ్యులు శాంతి యుత ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొనడం తో పాటు కోవొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాస్టర్ డి. ప్రభుదాస్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, యవనస్తులు స్త్రీలు పాలుగొనడం జరిగింది.

## అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో భూగర్భ మురుగు నీటి వ్యవస్థ

### - ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**న్యూఢిల్లీ, పెన్‌పవర్, రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 2025 :** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా జి లక్ష్మీనారాయణ అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో సమగ్ర భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మంత్రి వర్యులు మనోహర్ లాల్ ఖట్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (AMRUT) 2.0 పరిధిలో 100 శాతం పారిశుధ్య నిర్వహణ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, అనంతపురంలో మురుగు నీటి సమస్యలు ఇంకా తీవ్రంగా ఉన్నాయని ఎంపీ పేర్కొన్నారు. నగరంలో సరైన భూగర్భ మురుగు నీటి వ్యవస్థ లేకపోవడం వల్ల, ఇళ్ల నుండి వెలువడే మురుగు నీరు నేరుగా ఓపెన్ డ్రెన్స్‌లోకి పోవడంతో, మరువ వంక (30%) మరియు నడిమివంక (70%) తీవ్ర కాలుష్యా నికి గురవుతున్నాయి.

ఈ కాలుష్యం లి తడకలేరు నది, సింగనమల చెరువును ప్రభావితం చేసి, తాగునీటి వనరులను మరియు వ్యవసాయాన్ని దెబ్బతీస్తోంది. అదనంగా, అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు డ్రైనేజీ మార్గాలను సంకుచితం చేయడం వల్ల నగరంలో నీటి నిల్వలు పెరిగి, వర్షాకాలంలో భీకర పరిస్థితులు నెలకొంటు న్నాయి. భూగర్భ మురుగు నీటి వ్యవస్థ లేకపోవడం వల్ల నీటి సంబంధిత వ్యాధులు, దోమల సమస్య, భూగర్భ జల కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది.

ఈ సమస్య పరిష్కారం కోసం, అనంతపురం నగరానికి భూగర్భ మురుగు వ్యవస్థతో పాటు సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను మంజూరు చేయాలని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. ఈ ప్రతిపాదనకు మద్దతుగా AMRUT 2.0 లక్ష్యాలకు అనుగుణంగా, ఈ ప్రాజెక్ట్‌ను త్వరితగతిన ఆమోదించి అమలు చేయాలని, తద్వారా నగరంలోని పారిశుధ్య, పర్యావరణ పరిస్థితులు మెరుగుపడి, ఆరోగ్యకరమైన జీవన ప్రమాణాలు ఏర్పడాలని ఎంపీ అభిప్రాయపడ్డారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు





**అనంతపురం, పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 28 :** అనంతపురం నగరంలోని సాయినగర్ 8వ క్రాస్‌లో ఉన్న అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ ఇఫ్తార్ విందు - 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సన్మార్గానికి మారుపేరని, జిల్లాలోని ముస్లిం సోదరసోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మాసంలో ఎంతో భక్తిశ్రద్ధలతో, చిత్తశుద్ధితో ముస్లిం సోదరసోదరీమణులు ఉపవాసాలు చేస్తారని, తద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా పొందుతారన్నారు. ఉపవాస దీక్ష చేస్తూ కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు, అందరికీ మంచి జరగాలని ప్రార్థిస్తారన్నారు. దానధర్మాలకు ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమ కోసం కృషి చేస్తోందన్నారు. ముస్లిం సోదరులు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ముస్లిం సోదరుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. అంతకుముందు ముస్లిం సోదరులు ఇఫ్తార్ ఉపవాస దీక్ష విరమించి నమాజ్ ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులతోపాటు జిల్లా కలెక్టర్ నమాజులో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ స్వయంగా వడ్డించారు. తదనంతరం వారు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ హరికుమార్, క్రిస్టియన్ కార్పొరేషన్ అధికారి మధుసూదన్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రహీం అహ్మద్, జిజిహెచ్ అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారాం, డివిఎంసి మెంబర్ ఎంఎండి ఇమామ్, ముస్లిం మత పెద్దలు మౌలానా హరుణ్ రషీద్, మౌలానా హరుణ్ అష్రఫీ, మౌలానా ముల్లా మహమ్మద్ జైద్, హాఫీజ్ గులాం రసూల్, రిటైర్డ్ ఎస్పీ షేక్షావలి, ఇతర ముస్లిం మత పెద్దలు, ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైను లీకేజీలు పట్టించుకోని అధికారులు

- డ్రైనేజీ కాలవ నీరు కలిసి కలుషితమవుతున్న తాగునీరు - ప్రమాద భరితంగా విజయ గణపతి ఆలయం వీధి
- నాయుడుపేట మున్సిపాలిటీలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ కాలువలు - అంటువ్యాధులు ప్రబలతాయన్న ఆందోళనలో స్థానికులు



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మార్చి 28 :** నాయుడుపేట పట్టణంలో నిత్యం వేలాది మంది ప్రజలు సంచరించే ప్రధాన రహదారిపై విజయ గణపతి ఆలయం వద్ద గత రెండు నెలలుగా మున్సిపాలిటీ వారి ఏర్పాటు చేసిన పైపులైను లీకై తాగునీరు కలుషితం అవుతుంది. ఈ రహదారిపై మేనకూరు సెజ్‌లోని పరిశ్రమలకు నిత్యం వందలాది వాహనాలు వెలుతూ వస్తుంటాయి. ప్రధాన రహదారిపై డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచకపోవడంతో పాటు తాగునీటి పైపు లీక్ లను మున్సిపాలిటీ వారు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ కాలువ వద్ద తాగునీటి పైప్ లీక్ అవడంతో డ్రైనేజీ నీరు పైప్ లైన్ లో చేరి తాగునీరు కలుషితమవుతుంది. అసలే వేసవికాలం దీనికి తోడు తాగునీరు కరిషితమవుతుండడంతో అంటువ్యాధులు ప్రబలతాయని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్ లీకేజీ, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ కాలువకు మరమ్మత్తులు చేయించాలని అనేక పర్యాయాలు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైప్ లైన్ లీకేజీ అయి ఉన్న విజయ గణపతి ఆలయం వీధిలోకి వెళ్లే ద్విచక్ర వాహన చోధకులు ప్రమాదాలు జరిగి గాయాలుపాలైన సంఘటన అనేకం ఉన్నాయి. ఇకనైనా మున్సిపాలిటీ వారు తాగునీటి పైప్ లైన్ లీకేజీకి మరమ్మత్తులు చేయించడంతోపాటు డ్రైనేజీ కాలవను పునర్ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఇఫ్తార్ వేడుకలు,మహమ్మద్ ప్రవక్త సందేశాలు సమాజానికి స్ఫూర్తిదాయకం : జిల్లా కలెక్టర్ రంజిత్ భాష





**కర్నూలు, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 28 :** ముస్లిం సోదరులందరికీ ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముందస్తు (ఈద్ ముబారక్) రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెల్పిన ప్రముఖులుమహమ్మద్ ప్రవక్త సందేశాలు సమాజానికి స్ఫూర్తిదాయకం అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. శుక్రవారం స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మైనారిటీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ,జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి, పత్తికొండ శాసనసభ్యులు కే ఈ శ్యాంబాబు,కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మైనారిటీ సంక్షేమ అధికారి సబిహ పర్వీన్, ముస్లిం మతపెద్దలు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా రంజాన్ పండుగ నిర్వహించుకుంటున్న ముస్లిం సోదరులందరికీ అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మన కూటమి ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని ఆ పథకాలను ముస్లిం సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మసీదులోని మౌజర్లు , ఇమామ్లు కు, గత ప్రభుత్వ హయాంలో రూ 3000, రూ 5000 ఉండేది కానీ ఇప్పుడు రూ 5000, రూ10000 చేయడం జరిగిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లిం యూనివర్సిటీ కి అన్ని ఏర్పాట్లు చేయగా గత ప్రభుత్వం ముస్లిం యూనివర్సిటీకి ఏమాత్రం నిధులు కేటాయించలేదని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముస్లిం యూనివర్సిటీ పూర్తిచేసే చర్యలు చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి దాదాపు 4000 కోట్లు కేటాయించగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ 5300 కోట్లు అనగా అదనంగా 1300 కోట్ల బడ్జెట్ ను ప్రభుత్వం కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ముస్లిం సోదరు లందరికీ అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు అని తెలియజేశారు. ఈ రంజాన్ మాసాన్ని మనం ఎంత పవిత్రంగా జరుపుకుంటామో అందరికీ తెలిసిన విషయం అని శాంతి, సౌభాతృత్వం గురించి మహమ్మద్ ప్రవక్త మనకు అందరికీ చెప్పిన సందేశాన్ని గుర్తుచేసుకుంటూ వారి స్ఫూర్తితో మనం అందరం కూడా సమసమాజ నిర్మాణానికి , మహమ్మద్ ప్రవక్త ఇచ్చిన సందేశాన్ని అందరికీ తెలియజేసుకుంటూ వారిని గౌరవించుకుంటూ అల్లాహ్ కు ప్రార్థన చేసుకోవడానికి అవకాశం ఇచ్చిన మీ అందరికీ కూడా ప్రభుత్వ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.జిల్లా యంత్రాంగం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ముస్లిం మత పెద్దలు ప్రార్థనలు ముగిసిన తరువాత ముస్లిం మత పెద్దలు, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మంత్రి టీజీ భరత్ మరియు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఇఫ్తార్ సందర్భంగా ముస్లిం సోదరులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో పట్టణ డిఎస్పీ బాబు ప్రసాద్, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సబిహా పర్వీన్, జాయింట్ డైరెక్టర్ పశు సమర్ధక శాఖ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఎస్ఏపీ క్యాంప్ డిఎస్పి మహబూబ్ బాషా, ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల మీద నమాజ్ చేస్తే లైసెన్స్, పాస్‌పోర్ట్ రద్దు మీరట్ పోలీసులు



యూపీ, రాయలసీమ కోఆర్డినేటర్ పెన్ పవర్, మార్చి 28 : ఈద్ ఉల్ ఫితర్, రంజాన్ మాసం చివరి శుక్రవారం ప్రార్థనలను దృష్టిలో పెట్టుకుని ఉత్తరప్రదేశ్ లోని మీరట్ పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. ఈద్ ఉల్ ఫితర్, రంజాన్ మాసం చివరి శుక్రవారం సందర్భంగా అందరూ దర్గాలు, మసీదుల్లోనే నమాజ్, ప్రార్ధనలు నిర్వహించాలి. అలా కాకుండా రోడ్ల మీద నమాజ్, ప్రార్ధనలు నిర్వహిస్తే పాస్‌పోర్ట్, లైసెన్స్ సీజ్ చేస్తామని స్పష్టం చేసారు. అంతేకాదు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు విధిస్తామని హెచ్చరించారు.

## నటి విష్ణు ప్రియకు హైకోర్టులో ఎదురుదెబ్బ



**రాయలసీమ కోఆర్డినేటర్ పెన్ పవర్ మార్చ్ 28 :** నటి విష్ణుప్రియకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన 2 ఎఫ్ఐఆర్‌లు క్వాష్ చేయాలని హైకోర్టులో పిటిషన్ వేసిన విష్ణుప్రియ పోలీసుల విచారణకు సహకరించాలని క్వాష్ పిటిషన్‌ను కొట్టేసి, స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాక రించింది.

## రాచర్ల రైల్వే గేటు వల్ల ప్రజలకు ఇబ్బందులు





**గిద్దలూరు, పెన్ పవర్, మార్చి 28 :** గిద్దలూరులో రాచర్ల రోడ్డు లో గల రైల్వే గేటు సమస్య గేటు ఆవలి వైపు నివాసముంటున్న ప్రజలకు, వాహన చోదకులకు ఒక పరీక్షగా మారింది. గిద్దలూరు-దొనకొండ మార్గంలో డబ్లింగ్ పనులు పూర్తయి , రైళ్ల, గుడ్స్ బండ్ల ట్రాఫిక్ బాగాపెరిగిది. దీంతో తరచూ రైల్వే గేటు అరగంటలో పలుమార్లు పడుతోంది. కాకుండా డబ్లింగ్ పనుల అనంతరం ఇక్కడ నూతన గేటును రైల్వేశాఖ ఏర్పాటు చేసింది, కానీ ఈ నూతన రైల్వే గేటు తరచు మరమత్తుల కు గురికావడం జరుగుతోంది. ఒక్కోసారి ఒకగేటు తెరుచుకుంటే, మరో గేటు తెరుచుకోదు, మరోసారి గెట్ విరిగిపోవటం జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు వచ్చి మరమ్మతులు చేసే వరకు గంటల తరబడి ఎటు వాహనాలు, ఎటు ప్రజలు అటు ఉండి ఇబ్బందులు ఎదుకోవా ల్సిందే. గురువారం ఏకంగా రైల్వే గేటు విరిగి పోయింది సంబందిత అధికారులు వచ్చి మరమ్మతులు చేసేవరకు అటు వాహనాలు అటువైపు ఇటు వైపు వాహనాలు ఇటు నిలిచి పోయి వాహన చోదకులు, ప్రజలు పడరాని పాట్లు పడ్డారు. పట్టణానికి ఉత్తరం వైపు పట్టణం విస్తరించింది, కాలేజీలు, అనేక పాఠశాలలు, నివాస గృహాలు ఉన్నాయి, కాకుండా ఈమార్గం ద్వారా పలు పల్లెలకు వెళ్ళవలసి రావటంతో ట్రాఫిక్ కూడా ఎక్కువగా ఉంటుంది, స్కూలు బస్సులు, వివిధ వాహనాలు, గిద్దలూరు- కంభం, ఆకవీడు లకు ఆర్టీసీ బస్సులు, అంబులెన్స్ లు ఈమార్గం ద్వారానే పాయనిచాలి. దీంతో రైల్వే గేటు ప్రయాణికులకు అటువైపు పట్టణ ప్రజలకు ప్రతిబంధకంగా మారి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏమాత్రం రైల్వే గేటు పడితే గంటల తరబడి వేచిచూడాల్సిందే. అదికూడా గేటు తెరుచుకుంటుందో లేదో అనుమానమే? ఎప్పుడు ఏ మరమత్తు వసుందో తెలీని పరిస్థితి. ఇలా మరమ్మతులకు రావటం ఎన్నోమార్లు జరిగి ఇబ్బందులు పడ్డ రోజులు న్నాయి. గేటు పడి అంబులెన్స్ రావటానికి వీలులేక ప్రాణాలు పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి, ఈ రాచర్ల , పాముల పల్లి రైల్వే గేట్ల విషయం పలుమార్లు ఆశాఖ ఉన్నతాధికారులకు, రాజకీయ నాయకులకు విన్నవించినా, ఫలితం శూన్యమైనదని, ఇది దశాబ్దాల కలయని, ఎన్నికల సమయంలో ఈ రైల్వే గేటుకు శాస్వితంగా పరిస్కారం చూపుతామని ఫ్లయివర్ వంతెన నిర్మాణ చేయిస్తామని ఎంపీలు హామీలు గుప్పిస్తారేగాని ఆచరణలో పెట్టటం లేదని బిజెపి నాయకులు గుమ్మారాముడు ఆరోపించారు. ఇప్పటికయినా రాజకీయనాయకులు, అధికారులు జోక్యం చేసుకొని రాచర్ల రైల్వే గేటు వల్ల ప్రజలకు , ప్రయాణికులకు, గేటు ఆవాలివైపువారికి ఇబ్బందులు లేకుండా శాస్విత పరిస్కారం చేయాలని గుమ్మారాముడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎంపిడిఓ కార్యాలయంలోని ఆధార్ కేంద్రం ఏర్పాటు



**బేస్తవారిపేట, పెన్ పవర్ మార్చి28 :** మండల కేంద్రమైన బేస్తవారిపేట లోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో నూతన ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ ఏ వి రంగనాయకులు తెలిపారు. గత సంవత్సర కాలముగా మండలములోని మూడు సచివాలయాలలో అధికారులు గతంలో ఏర్పాటు చేసినటువంటి ఆధార్ సెంటర్లు పని చేయకపోవడంతో మండలంలోని ప్రజలు కంభం మరియు గిద్దలూరు మండలాలకు వెళ్లి తీవ్ర వ్యయ ప్రయాసలకు గురవుతున్న విషయాన్ని స్థానిక ప్రజలు బేస్తవారిపేట ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీపీ ఓసురారెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడి సంబంధిత సామాగ్రిని అందజేయాల్సిందిగా అధికారులను కోరడం జరిగింది. వెంటనే స్పందించిన అధికారులు ఆధార్ కి సంబంధించిన పరికరాలను సమకూర్చడం సమకూర్చారు. ఈ ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడంతో మండలంలోని 19 పంచాయితీలోని గ్రామ ప్రజల సమస్య తీరినట్లు అయింది. ఆధార్ కేంద్రానికి వచ్చేటువంటివారు తమ ఆధార్ కు సెల్ నెంబర్ లింక్ అయినటువంటి సెల్ ఫోన్ ను తమవెంట తెచ్చుకోవాలని ఎంపీడీవో తెలిపారు. మరియు పేర్లు తప్పు ఉన్నచో సరి చేసుకోవాలని, వయసు తప్పు పడినచో మార్చుకోవచ్చని కొత్త ఆధార్ లను ఇక్కడ తీయించుకోవచ్చునని తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రంగనాయకులు తెలిపారు.

## రూ.259 కోట్లు అదనపు కేంద్ర నిధులు కోరిన మంత్రి సత్యకుమార్ యాదవ్

### కేంద్ర ఆర్థిక మంత్రి, పలువురు ఇతర మంత్రులతో భేటీ



**అమరావతి, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ జాతీయ ఆరోగ్య మిషన్ , ఇతర పథకాల కింద రాష్ట్రానికి అదనంగా రూ.259 కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ తో శుక్రవారం సమావేశమైన మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమెకు ఈ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్నందున కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద పునఃకేటాయింపులు జరిపే తరుణంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ ప్రతిపాదనను కేంద్రం ముందుంచారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రూ.800 కోట్ల మేరకు పునఃకేటాయింపుల కింద అదనపు నిధుల్ని కోరింది. వీటిలో ఎన్‌హెచ్ ఎం కింద రాష్ట్రానికి రూ.109 కోట్లు విడుదల చేయాలని కేంద్ర వైద్య, ఆర్థిక శాఖా మంత్రుల్ని కోరారు. పర్ఫార్మెన్స్ ఇన్సెంటివ్ కింద రాష్ట్రానికి మరో రూ.150 కోట్లు విడుదల చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. కేంద్ర టూరిజం, న్యాయ, అణుశక్తి శాఖా మంత్రులతో కూడా సమావేశమైన మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ రాష్ట్రానికి చెందిన పలు విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, క్యాన్సర్ చికిత్సల విషయంలో అదనపు కేంద్ర సాయాన్ని కోరారు.

## అనుకుని, ఆశించినట్లే గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి యాదవులను వరించింది

### యార్డ్ చైర్మన్‌గా బైలడుగు బాలయ్య



**గిద్దలూరు, పెన్ పవర్ మార్చి 28 :** ఎట్టకేలకు గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి అత్యధిక శాతం జనాభా కలిగిన బిసిను గుర్తించి బిసి యాదవ సామాజిక వర్గాన్ని వరించింది. మొదటి నుంచి మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి యాదవులకు కేటాయించాలని డిమాండ్ వినిపించింది. ఈ పదవిని ఎందరో ఆశించారు. ఇందుకోసం పలువురు తమ రాజకీయ పలుకుబడి ని వినియోగించి , పలు సమావేశాలను కూడా నిర్వహించి ఎమ్మెల్యే దృష్టి కి తీసుకెళ్లారు, కానీ మొదటినుంచి యాదవ్ సామాజిక వర్గానికి ఈ పదవి కేటాయించాలనే ఎమ్మెల్యే దృష్టిలో ఉంది . ఆప్రకారమే కష్టకాలంలో కూడా పార్టీని అంటిపెట్టుకుని పార్టీ విజయానికి తనదయిన శైలిలో కృషి చేసిన లింగాపురం గ్రామానికి చెందిన బైలడుగు బాలయ్య సేవలను శాసభ్యులు అశోక్ రెడ్డి గుర్తించి ఆపదవికి ఎంపికచేశారు. దీంతో పార్టీని నమ్ముకుని పార్టీ వైభవానికి కృషి చేసిన వ్యక్తి , అనుకున్నట్లే బిసి సామాజిక వర్గం , అయిన తన అనుంగు అనుచరుడు బైలడుగు బాలయ్యకు యార్డు చైర్మెన్ పదవికి సిఫార్సు చేశారు. దీంతో అందరూ అనుకున్నట్లే యాదవులు, తన అనుచరునికే పట్టం కట్టారు. బైలడుగు బాలయ్య మొటినుంచి తెలుగుదేశం పార్టీని అంటిపెట్టుకుని పార్టీకోసం పని చేశారు . గత ఇదేండ్ల కాలంలో వైకాపాను ఎదురొడ్డి పోరాటం సలిపారు. ప్రధానంగా అశోక్ రెడ్డి ముఖ్య అనుచరులుగా మేలుగుతూ వచ్చారు. దాంతో ఆయన విశ్వసనీయత ను పార్టీ గుర్తించిందనే చెప్పాలి. యార్డ్ చైర్మెన్‌గా ఎంపిక అయిన బాలయ్య మాట్లాడుతూ తనకు అప్పగించిన చైర్మెన్ పదవికి వన్నె తెస్తానని, రైతుల కష్టాలను తెలుసుకొని వారికి సముచిత సేవాలందిస్తానన్నారు. తెలుగుదేశం నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయనున్నారు. తనకు ఈపదవి వచ్చేందుకు సహకరించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి, రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి చేపట్టబోయే బైలడుగు బాలయ్యను పలుఉరు బిసి నాయకులు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన కొమరోలు ఎస్‌బిఎన్ఆర్ఎం హైస్కూల్ విద్యార్థులు





**కొమరోలు, పెన్ పవర్, మార్చి 28 :** ఆంధ్ర ప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాలలో ఇటీవల నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ పోటీలలో కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాల విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించారు .ఆ పోటీలలో కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం హై స్కూల్ కు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని కె భార్గవ శ్రీ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి కి ఎంపికైంది, అలాగే తొమ్మిదవ తరగతి విద్యార్థులు షేక్ యాస్మిన్, షేక్ ముస్కాన్, కె.మానస ,8వ తరగతి విద్యార్థులు బి వర్షిని, ఏ సాత్విక విజేతలుగా నిలిచి స్పార్క్ బహుమతులు పొందారు. వారితోపాటు మరో 12 మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులకు ఎంపికై బహుమతులను కైవసం చేసుకున్నారు. కాగా శుక్రవారం కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వై రేవతి, విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పై శిక్షణ ఇచ్చిన హ్యాండ్ రైటింగ్ నిపుణులు మల్లేశ్వర్ రెడ్డి విజేతలకు షీల్డ్‌లు అందజేసి అభినందించారు.

ఆ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ పోటీలలో పాల్గొన్న తమ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలవడం హర్షనీయం, అభినందనీయమని అన్నారు .విద్య ,వైజ్ఞానిక ,క్రీడా తదితర విభాగాలలో కూడా తమ పాఠశాల విద్యార్థులు గత 15వ అత్యంత ప్రతిభ కనపరుస్తూ రాష్ట్ర జిల్లా స్థాయిలలో విజేతలుగా నిలుస్తూ పాఠశాలకు ,కొమరోలు పట్టణానికి ,వ్యక్తిగతంగా విద్యార్థులకు ,వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెడుతున్నారని పేర్కొన్నారు. తమ పాఠశాల విద్యార్థులు హ్యాండ్ రైటింగ్ పోటీలలో విజేతలుగా నిలిచి సాధించిన విజయాన్ని పాఠశాలకు సాధించి పెట్టిన గుర్తింపును ఎస్‌బిఎన్ఆర్ఎం విద్యాసంస్థల మాజీ అధిపతి, మాజీ కరస్పాండెంట్ స్వర్గీయ బంధుగుల నారాయణ రెడ్డి సార్ కు అంకితం ఇస్తున్నట్లుగా ప్రిన్సిపల్ రేవతి భావోద్వేగంతో విద్యార్థుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. స్వర్గీయ బంధుగుల నారాయణరెడ్డి పేరు వినగానే విద్యార్థులు, ఉపాధ్యాయులు సైతం భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల హెడ్మాస్టర్ బంధుగుల సుబ్బారెడ్డి, కమిటీ చైర్మన్ బంధుగుల వెంకట రెడ్డితో పాటు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుత్త నరసింహారెడ్డి, చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ





**కమలాపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 28 :** కడప టిడిపి కార్యాలయంలో పుత్తఎస్టేట్ నందు కమలాపురం యువ ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, టిడిపి కమలాపురం ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డి పెద్దాయన ఆధ్వర్యంలో కమలాపురం నియోజకవర్గం 6 మండలాలలోని 44 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి అక్షరాల 53, 27,761 రూపాయలు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువ ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్యం చేయించుకోలేక అప్పులు చేసుకుని ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అందులో భాగంగానే ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతున్నదని, ప్రజలకు రైతులకు ఏ ఇబ్బందులు ఉన్నా, మన తెలుగుదేశం ప్రభుత్వము అన్ని విధాలుగా ఆదుకుంటుందని పెద్దాయన నరసింహారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి కొనియాడారు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్న మన ప్రభుత్వం అందుకు నిదర్శనముగా రాష్ట్రవ్యాప్తంగా అనేకమందికి సీఎం సహాయనిధి చెక్కుల కార్యక్రమం జరుగుతున్నదని అందులో భాగంగా కడపలోని కమలాపురం ఎమ్మెల్యే కార్యాలయం పుత్త ఎస్టేట్లో 44 మందికి సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతున్నదని కార్యకర్తలను ఉద్దేశించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంపిణీమండల కార్యకర్తలు, మహిళలు, రైతులు, అనారోగ్య బాధితులు పాల్గొన్నారు.

## మన సత్య హరిశ్చంద్రుడు కష్టాలు పడలేదా..!

- సేకరణ. సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, పెన్ పవర్ - కన్హా శాంతి వనం శ్రీరామచంద్ర మిషన్ కడప

**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** 'కష్టాలు! కష్టాలు!' అని మనం తెగ బాధపడతాం. కాని నిజానికి మనవి కష్టాలు అంటారా? ఇంద్రుడు అంతటి వాడు శాపం తట్టుకోలేక వెళ్లి తామర తూడులో దాక్కున్నాడు. నహుషుడు శాపం వలన తొండగా మారి పోయాడు. సత్య హరిశ్చంద్రుడు అమ్ముడుపోయి కాటికాపరిగా ఉండలేదా? హరిభక్తుడైన పరమ భాగవతోత్తముడు ప్రహ్లాదుడు తనసంపదలు కోల్పోయి గాడిదగా మారి ఊక తిన్నాడు. పాండవులు అడవుల పాలయ్యారు. వేరేవాడి దగ్గర ఆవులు కాచారు, గుర్రాలను మేపారు. వంటలు వండారు. సేవ చేశారు. నలుడు భార్యని కూడా కోల్పోయి తన శౌర్యం కోల్పోయి అడవుల్లో తిరిగాడు. దేవతలు తమ ప్రతిభ కోల్పోయి తలా ఓ దిక్కు పారిపోయి వందల సంవత్సరాలు దాక్కున్నారు. రాముడంతటి వాడే భార్యతో అడవుల్లో కాలం గడపవలసి వచ్చింది.

శ్రీకృష్ణుడు చిన్ననాటి నుండే తన మీద జరిగే దాడులు ఎదుర్కుంటూనే ఉన్నాడు. అనేకమంది రాక్షసులు, సైంధవుడు, జరాసంధుడు, ఎందఱో కృష్ణుడి మీదికి, అతడి రాజ్యం మీదికి మాటి మాటికి దాడులు చేశారు. చివరికి తన కొడుకుని తన కళ్ళ ముందే చంపితే చూస్తూ ఉండిపోయాడు. ఆయన భార్యలని దొంగలు ఎత్తుకెళ్ళి పోయారు. రుక్మిణికి అర్జునుడు చితి పేర్చితే యోగ విద్య ద్వారా ఆ మంటల్లోకి ఆహుతి అయింది. సత్యభామ ఒంటరిగా హిమాలయాలకు వెళ్లి తపస్సు చేసి శరీరం వదిలింది. పెళ్లైంది మొదలు ఎన్నో కష్టాలు పడిన కుంతీదేవి దృతరాష్ట్రుడి తో సహా అగ్నికీలల్లో ఆహుతై పోయింది. ఇంద్రుడి కొడుకు శాపం వలన కాకిగా మారిపోయాడు. అంతటి దేవతలు, మహాత్ములే ఎన్నో కష్టాలు పడ్డారు. వీటి ముందు మనకి వచ్చే చిన్ని చిన్ని కష్టాలు కూడా ఓ లెక్కంటారా? కానేకాదు!

ప్రతీది కాలం నిర్ణయిస్తుంది.. నీకు ఎప్పుడు ఏది దక్కాలో అది సమయం వచ్చినప్పుడు తప్పకుండా వస్తుంది. అది కష్టం అయినా సుఖం అయినా.. ఓపికతో ఉండాలి.. ధైర్యంగా ఎదుర్కోవాలి... లక్ష్యాన్ని సాధించాలి.



సర్వం శ్రీకృష్ణార్పణమస్తు
లోకా సమస్తా
సుఖినోభవన్తు!
రేపటి తరానికి బతుకు,
భద్రతలతో పాటు భారతీయత
కూడా నేర్పండి.

## రంజాన్ లోభారత్ కుగుడ్ న్యూస్ చెప్పిన దుబాయ్!



**పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 28 :** రంజాన్ సందర్భంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్.. అక్కడి కారాగారాల్లో ఉన్న ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేశారు. ఇందులో భాగంగా.. 1518 మందికి క్షమాభిక్ష ప్రసాదించడంతో పాటు 1295 మంది ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. తెలిసో తెలియకో తప్పులు చేసి విదేశాల్లో మగ్గుతున్న భారతీయులు పలు దేశాల్లోని జైళ్లలో ఉన్నారనే సంగతి తెలిసిందే! ప్రధనంగా బతుకుదెరువు కోసం గల్ఫ్ కంట్రీస్ కు వెళ్లినవారు, పొరపాటున పాక్ జలాల్లోకి వెళ్లిన మత్స్యకారులు ఆయ దేశాల్లోని జైళ్లలో మగ్గుతున్నారు. ఈ సమయంలో తమ కారాగారాల్లో మగ్గుతున్న ఖైదీలకు యూఏఈ అధ్యక్షుడు క్షమాభిక్ష మంజూరు చేశారు. ఇలా విడుదలైన 1295 మంది ఖైదీల్లో 500 మందికి పైగా భారతీయులు ఉండటం గమనార్హం. ఈ విషయాన్ని దుబాయ్ అటార్నీ జనరల్ వెల్లడించారు.

దీంతో... విడుదలవుతున్న వారి కుటుంబాలు సంబరాలు చేసుకుంటున్నాయని అంటున్నారు. మరోవైపు.. ఈ చర్య భారత్ - యూఏఈ మధ్య బలమైన సంబంధాలను తెలియజేస్తోందని తెలుస్తోంది. ఈ సందర్భంగా స్పందించిన దుబాయ్ అటార్నీ జనరల్ ఛాన్సల్ ఇస్సా అల్ హుమైదాన్... దుబాయ్ జైళ్లలో మగ్గుతున్న ఖైదీలకు యూఏఈ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ ముక్తూమ్ మంజూరుచేసిన క్షమాభిక్ష వర్తిస్తుందని.. దుబాయ్ పబ్లిక్ ప్రాసిక్యూషన్, స్థానిక పోలీసుల సమన్వయంతో వారి విడుదలకు చట్టపరమైన విధానాలను ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. కాగా... ప్రతీ రంజాన్ మాసం సందర్భంగా జైళ్లలోని ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించడం ఆనవాయితీగా వస్తోన్న సంగతి తెలిసిందే. అయితే.. ఈ క్షమాభిక్ష కచ్చితంగా వారి వారి సత్ప్రవర్తన ఆధారంగానే ఉంటుంది. ఇదే సమయంలో.. వారు జనజీవన స్రవంతిలో కలిసిపోయేందుకు అవసరమయ్యే కొంత ఆర్థిక సాయం కూడా అందించనున్నారని అంటున్నారు. మరోపక్క యూఏఈలో మరణశిక్షలు పడిన భారతీయులు 25 మంది ఉన్నారని.. వారిపై కోర్టు తీర్పులు ఇంకా అమలుకాలేదని విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఇటీవల రాజ్యసభలో తెలిపారు. ఈ క్రమంలో.. విదేశీ జైళ్లలో ఉన్నవారు, విచారణలు ఎదుర్కొంటున్నవారు మొత్తం 10,152 మంది ఉన్నారని వెల్లడించారు.

## రైతులు భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వినియోగించాలి

### దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్




**పొదిలి, పెన్ పవర్, మార్చి 28 :** రైతులు తాము సాగు చేసే పంటలను భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వినియోగించాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు పి బాలాజీ నాయక్ చెప్పారు శుక్రవారం నాడు మండలంలోని మాదాలవారిపాలెం గ్రామ సచివాలయ పరిధిలో రైతులకు భూసార పరీక్షల పట్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏడిఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు మట్టి పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వినియోగించడం ద్వారా, అధిక దిగుబడులు సాధించుకొని, తద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు భూసార పరీక్షల వల్ల పంట పొలాల్లోని లోపాలను గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా రైతులు ఎరువులు వాడడం ద్వారా వ్యవసాయపరంగా నష్టపోయే ప్రమాదం ఉండదని ఆయన చెప్పారు మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ మాట్లాడుతూ పొలాల్లో రైతులు పచ్చి రొట్టె ఎరువులు వేయడం వల్ల భూసారం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అలాగే మట్టిలో కార్బన్ శాతం పెంచేందుకు విరివిగా సేంద్రియ ఎరువులు వాడాలని ఆయన సూచించారు మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కందులు, సెనగల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగపరచుకోవడం ద్వారా తమ పంట ఉత్పత్తులకు మద్దతు ధర పొందాలని వ్యవసాయ అధికారి జైను లాబ్దిన్ కోరారు ప్రభుత్వపరంగా ఎటువంటి సాయం పొందాలన్నా, అందుకు రైతులు తప్పనిసరిగా విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి ధ్యేయంగా అందరూ గట్టి కృషి చేయాలి

### జిల్లా డిఆర్‌డిఏ పిడి నారాయణ




**పొదిలి, పెన్ పవర్, మార్చి 28 :** మహిళా సాధికారికత, అభివృద్ధి ధ్యేయంగా అందరూ గట్టి కృషి చేయాలని జిల్లా వెలుగు డిఆర్ డి ఎ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ కోరారు. శుక్రవారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో వార్షిక రుణ జీవనోపాదుల ప్రణాళిక సిబ్బంది శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ మాట్లాడుతూ మహిళా సాధికారికతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వెలుగు సిబ్బంది మహిళల అభివృద్ధి కోసం గట్టి కృషి చేయాలని కోరారు మహిళలకు ప్రణాళిక బద్ధమైన ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చూడాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం కె గోపాలకృష్ణ, సీసీలు యు రాజయ్య, కే వెంకటరెడ్డి, ఎం దాసు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షేక్ మెహరున్నీసా బేగం, అకౌంటెంట్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్ల తనిఖీ ఇంటివద్దనే చేపట్టాలి



**ఆర్‌సి ఇన్ చార్జ్, యర్రగొండపాలెం పెన్ పవర్, మార్చి 28 :** వివిద శారీరక లోపాల కారణంగా వికలాంగులుగా గుర్తింపు పొందిన వారి పెన్షన్ల తనిఖీ కార్యక్రమం అధికారులు ఇంటి వద్దనే చేపట్టాలని, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన వికలాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియను సాదరంగా స్వాగతిస్తున్నామని, వికలాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియ ను పారదర్శంగా నిర్వహించి అనర్హులను తొలగించి, అర్హులకు న్యాయం చేయాలని కోరారు. వైద్యశాఖ అధికారులతో పాటు, గ్రామీణాభివృద్ధి అధికారులు నడవలేని వికలాంగులను వారి ఇళ్ల వద్దకు వెళ్లి తనిఖీ నిర్వహించాలని కోరారు. రెండు కాళ్లు చచ్చుబడిన నడవలేని స్థితిలో ఉన్నవారిని, వారిని వైద్యశాలకు రమ్మనడం తగదన్నారు. శారీరక దివ్యాంగులు మండే వేసవిలో తారు రోడ్లమీద దోగాడుకుంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పూర్తిగా నడవలేని శారీరక వికలాంగులకు, అంధులకు వారి ఇళ్ళవద్ద లేదా గ్రామ సచివాలయాలలోనే పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియను కొనసాగించాలని కోరారు. లేని పక్షంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని రాజయ్య హెచ్చరించారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి : సీపీఎం




**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 28 :** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో గుడ్లూరు విద్యుత్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత, 9 నెలల కాలంలో రెండుసార్లు, 15 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేయడం సరైనది కాదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం 35 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేసిందని, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించి, జగన్ విధానాలను దుయ్య బట్టిందన్నారు. మరి ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఒప్పందాలను పాటిస్తూ, ప్రజలపై భారాలు వేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.జాలయ్య, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, దామా కృష్ణయ్య, సుంకర విజయలక్ష్మి, నేలటూరి తిరుపాలు, కొప్పోలు నారాయణ, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రజలను మభ్య పెట్టవద్దు : సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ



**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 28 :** అధికారంలోకి రావడం కోసం ఎన్నో హామిలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామిలు అమలు చేయకుండా ఆకాశంలో విహరిస్తున్నాడని,2020 విజన్ మాదిరిగా 2047 అంటుపాతపాట పాడుతున్నాడని ,ప్రజలను మభ్యపెట్టవద్దని సిపిఐ జిల్లాకార్యదర్శి యం యల్ నారయణ అన్నారు .శుక్రవారం పూలసుబ్బయ్య భవనంలో జరిగిన సిపిఐ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ,రాష్ట్రం అప్పుల పాలయింది అని చంద్రబాబు నాయుడు తప్పుదోవ మాటలు మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు. పులసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు 4 వేల కోట్లు కేటాయిస్తేనే పూర్తి అవుతుందని ,ఈ బడ్జెట్లో 2 వేల కోట్లు కేటాయించి, రాబోయే బడ్జెట్లో మరో 2 వేల కోట్లు కేటాయించి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మీరు ఇచ్చిన హామీ నేరవేర్చాలని అన్నారు. నిన్న బడ్జెట్లో 309 కోట్లు వెలుగొండ ప్రాజెక్టుకు కేటాయించి ప్రకాశం జిల్లా ప్రజానీకాన్ని అత్యంత దారుణంగా మోసం చేశారని ఆయన మండిపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టుకు 4 వేల కోట్లు ఇవ్వని చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకాన్ని మభ్యపెట్టడానికి, పోలవరం నుంచి బనకచర్ల పేరుతోటి 84 వేల కోట్లతో గోదావరి, కృష్ణ, పెన్నా అనుసందానం చేస్తానని చెప్పటం సిగ్గు చేటని అన్నారు. ప్రజల ఆకాంక్షలను గమనించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి తప్పా, ప్రజలను భ్రమలో ఉంచవద్దని అన్నారు. 2024, 2047 కు మధ్య లో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 45 లక్షల ఆదాయం వచ్చేటట్లు చేస్తానని చెప్పటం మోసపూరిత మాటలని అన్నారు. నేడు ఏం చేస్తారో చెప్పకుండా 2047 నాటికి ఎవరు ఉంటారో ఎవరు పోతారో తెలియని పరిస్థితుల్లో, భవిష్యవాణి చెప్పడం, ఏం చేస్తారో ప్రజలకు చెప్పకుండా ప్రజలను భ్రమల్లో మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. . మీరిచ్చిన బడ్జెట్ను పునః సమీక్షించి 2 వేల కోట్లు కేటాయించి 2026 నాటికి పూర్తి చేసి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇవ్వమని ఆయన కోరారు. చంద్రబాబీనాయుడు ఇచ్చిన హామీల భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, ఇంటి నిర్మాణానికి 4 లక్షలు ఇచ్చి హామీని నిలబెట్టుకోవాలని కోరారు.